మేమున్నామని చేయూతనిచ్చి సేవ చేసేవారే గొప్పవారు

విశాలాంధ్ర - తిరుపతి : మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆశ్రయ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వయోవృద్ధులు, ప్రత్యేక ప్రతిభావంతుల పునరావాస కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహణ. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఐపీఎస్., వారి సూచనల మేరకు అనాధ ఆశ్రమంలో వైద్య శిబిర ఏర్పాట్లను పోలీస్ శాఖ తరఫున నిర్వహించడం జరిగింది జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర్ రెడ్డి ., సతీమణి పి.సాయి ప్రసన్న మేడం, అడ్మిన్ అడిషనల్ యస్.పి సతీమణి పుష్ప కీర్తి, అడిషనల్ యస్.పి క్రైమ్ విమల కుమారి, ఈస్ట్ డి.యస్.పి సతీమణి మాదూరి, ఏ.ఆర్ డి.యస్.పి సతీమణి నాగేశ్వరి పోలీస్ యూనిట్ డాక్టర్ కవిత, సిద్ద ఆర్వేధం తిరుపతి వారు ఈ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులకు దుప్పేట వస్త్రాలు, ఆహార పదార్థాలు, పండ్లు, వంట సరుకులు మొదలగు వాటిని అందించి తమ ఉదారతను చాటుకున్నారు.అనంతరం వైద్య శిబిరం నిర్వహించి వృద్ధులకు వివిధ రకాల పరీక్షలు చేయించి కావలసిన మందులను అందించారు.ఈ సందర్భంగా అక్కడ ఉన్న వృద్ధులు మాట్లాడుతూ మహిళా దినోత్సవం నాడు మాకు సేవలు అందించడానికి వచ్చిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని మిక్కిలి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మా కన్న తల్లిదండ్రులు కూడా ఇలా చూసుకోలేదని ఈ ఆశ్రయ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ నడిపించే యాజమాన్యం వారు ఎక్కువ ప్రేమతో మాకు ఎలాంటి లోటు లేకుండా సకల వసతులను కల్పించి మమ్మల్ని చంటి బిడ్డ వలె కాపాడుతున్నారని అన్నారు. రకరకాల ప్రాంతాల నుండి రకరకాల మనస్పర్ధలతో ఎన్నో కారణాలవల్ల ఇక్కడికి వచ్చిన మేము మానసిక బాధ, వయోవృద్ధత్వంతో, మరి ఎన్నో ఎన్నో రకాల బాధలవలన ఇక్కడికి చేరుకున్నాము అనడానికన్నా చేర్పించారు అన్నదే నిజం మావల్ల ఎన్నో కష్టాలు ఈ ఆశ్రమ వాళ్ళు పడుతున్నారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటు రాకుండా వారు తింటున్నారో లేదో భగవంతుడికి తెలియాలి కానీ మా వరకు అన్ని విధాలుగా అన్ని సౌకర్యాలు కల్పించి మమ్మల్ని కంటికి రెప్పవలె కాపాడుతున్నారు. ఇక్కడ మానసిక రోగులు కూడా ఉన్నారు. వారిని కూడా ఎంతో ఆప్యాయతతో చేరదీస్తున్నారు కష్టాలను వీరు మాకు చేసే సేవల ద్వారా మరిచిపోయి ఇక్కడ ఆనందంగా ఉన్నామని ఆనంద భాష్పాలు చిందిస్తూ తన భావాలను వ్యక్తపరిచారు.

టిడిపి కార్యాలయంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి టౌన్ లోని పార్టీ కార్యాలయం నందు మహిళ జాతీయ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నవెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జీవర్యులు మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణఅనంతరం నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కౌసల్యమ్మ ఆధ్వర్యంలో తెలుగు మహిళలు ఈ రోజు ఉదయం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి జూమ్ మీటింగ్ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగధర్, మాజీ రూరల్ ఎంపీపీ నక్క మునెమ్మ, పట్టణ అధ్యక్షురాలు మాధవి, మాజీ కౌన్సిలర్లు ఇందిరమ్మ, మల్లారం లక్ష్మీ, 22 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి పులుకొల్లు జగదీశ్వరి కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వనాథుడికి కలంకారి వైభరత్న అవార్డు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : హస్తకళలకు కలంకారీ కలలకు పుట్టినిల్లు శ్రీకాళహస్తి అటువంటి పుణ్యక్షేత్రంలో ఎందరో మహానుభావుల కుంచం నుంచి అద్భుతంగా తయారైన కలంకారీ కలలకు జాతీయ స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది అటువంటి కలంకారిలో కలలో విశ్వనాథ రెడ్డికి గతంలోనే జాతీయ అవార్డు రాష్ట్రపతి అవార్డు వరించాయి 2023 ఉగాదికి పురస్కారాలలో రాష్ట్రస్థాయిలో అవార్డులు నిర్వహించిన సర్ సివి రామన్ అకాడమీ సేవా సంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తికు చెందిన విశ్వనాథ రెడ్డికి కలంకారి వైభవరత్న అవార్డు వరించింది ఈ అవార్డును సినీ ప్రముఖులు హీరో సుమన్ అకాడమీ సభ్యులు చేత అవార్డులను అందుకున్నారు ఈ సందర్భంగా విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగిందని కలంకారిలో శ్రీకాళహస్తి క్షేత్ర పేరును దేశ విదేశాల్లో పెంపొందించేందుకు గుర్తింపు తెచ్చే విధంగా కలంకారిలో రాణిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు సర్ వి రామన్ అకాడమీ సేవా సంస్కృతిక సంస్థ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ ఆత్మీయ సభకు తరలిరండి

ఆత్మీయ నేతకు అండగా నిలుద్దాం-పల్లెలను అభివృద్ధి వైపు నడిపించుకుందాం

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు నేతల పిలుపు బహిరంగ సభా స్థలిలో శరవేగంగా సాగుతున్న పనులు "ప్రజల సంక్షేమం.. పల్లెల్లో అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తూ.. ప్రజల హృదయంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సొంతం చేసుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి తలపెట్టిన వైస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సభకు ప్రతి ఒక్కరూ హాజరై తమ ఆత్మీయ నేతకు అండగా నిలవాలని.. అప్పుడే పల్లెలను అభివృద్ధి వైపు పరుగు పెట్టించేందుకు వీలుంటుందని" చంద్రగిరి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పిలుపు నిచ్చారు. చంద్రగిరి మండలం తొండవాడ సమీపంలో ఈనెల 10వతేదీశుక్రవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సభ (భారీ బహిరంగ సభ) ఏర్పాట్లను ఆ పార్టీ నేతలు బుధవారం పర్యవేక్షించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల నుంచి సుమారు 50 వేల మంది జనం బహిరంగ సభకు తరలివచ్చేలా అంచనా వేస్తున్నందున అందుకు తగ్గ ఏర్పాట్లు చేపడుతున్నారు. అనంతరం చంద్రగిరి మండల పార్టీ నేతలు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రగిరి నియోజక వర్గంలో ప్రతి వీధి, ప్రతి పల్లె, ప్రతి గ్రామం, ప్రతి పంచాయతీ, ప్రతి మండలంలో శరవేగంగా అభివృద్ధి చెందిందన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలుపుతూ కరోనా వంటి కష్టం వచ్చినా, వరదలు వచ్చినా, పండుగలు వచ్చినా, పర్వదినాలు వచ్చినా ఆ కుటుంబంలో ఒక్కడిగా నేను న్నాను అంటూ అండగా నిలిచిన శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన ప్రజలకు మంచి సందేశం ఇచ్చేం దుకై ఆత్మీయ సభను ఏర్పాటు చేశామన్నారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజల అభిమాన నేత హాజరయ్యే ఆత్మీయ సభకు ఆరు మండలాల నుంచి జనం భారీగా తరలి రావాలని కోరారు. సభకు వచ్చే అశేష జనవాహి నికి ఎక్కడా ఇబ్బంది లేకుండా సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. సభా స్థలిలో ఎక్కడికక్కడ గ్యాలరీలు, త్రాగునీరు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని మండలాల నుంచి పార్టీ నేతలు జనసమీకరణలో అశ్రద్ద చేయ కుండా దగ్గరుండి సభకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. బహిరంగ సభా స్థలి పనులను పర్యవేక్షిస్తున్న వారిలో చంద్రగిరి ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, నరశింగాపురం సింగిల్ విండో ఛైర్మన్ మల్లం చంద్రమౌళిరెడ్డి, కొటాల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మస్తాన్, ఎంపీటీసీ చంద్రమౌళి రెడ్డి, పార్టీ నేతలు పార్లపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, పసల నాగరాజులతో పాటు మరి కొంత మంది నాయకులు వున్నారు.

విద్యావంతుడు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌ని ఎమ్మెల్సీగా గెలిపించండి

- పోలూరు శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి విద్యావంతుడు అయిన కంచర్ల శ్రీకాంత్‌ని ఎమ్మెల్సీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 32వ వార్డులోని పట్టభద్రుల ఓటర్లను 32 వ వార్డు యూనిట్ ఇన్చార్జి పోలూరు శ్రీనివాసులు రెడ్డి అభ్యర్థించారు. శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 32వ వార్డు యూనిట్ ఇన్చార్జి పోలూరు శ్రీనివాసులు రెడ్డి బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోలూరు శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సంద వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి విద్యావంతుడు అయినటువంటి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో టి.బాలయ్య బూత్ కన్వీనర్‌లు రూకేష్, ఎస్.కె షఫీ, మధు, గిరి, వెంకటెష్, ముని, కందస్వామి, గోపాల్, బత్తెయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరోజు మహిళా దినోత్సవంగానే మహిళను చూడాలి : పవిత్ర రెడ్డి

విశాలాంధ్ర - రేణిగుంట : మహిళలను కేవలం మహిళా దినోత్సవం ఒక రోజు మాత్రమే గౌరవించడం కాదని , ప్రతి రోజు మహిళలను గౌరవించాలని వైకాపా రేణిగుంట మండల ఇంఛార్జి పవిత్ర రెడ్డి బియ్యపు తెలిపారు. రేణిగుంట మండలం, తుకివాకం గ్రామంలో బుధ వారం తూకివాకం సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రేణిగుంట మండల ఇంఛార్జి పవిత్ర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవిత్ర రెడ్డి మాట్లాడుతూ మహిళలను కేవలం మహిళా దినోత్సవం ఒక రోజు గౌరవించడం కాదు, ప్రతి రోజు మహిళలను గౌరవించాలని అన్నారు. మన ఇంట్లో ఆడ బిడ్డకు ఎవిధంగా జాగ్రత్తలు చెప్తామో, అదేవిధంగా బయట వెళ్లే అబ్బాయిలకు కూడా బయట మహిళలలో కూడా మీ అమ్మ ని అక్క నీ చూడాలని గౌరవించాలి అని మనం ఎపుడు అయితే అబ్బాయి కి చెప్తామో అపుడు ఆడ పిల్లలు పై కూడా ఎలాంటి అరాచకాలు జరగకుండా ఉంటాయని తెలిపారు. మన ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వంలో మహిళలను అభివృధి చేయాలి అని ఉద్దేశంతో ప్రతి ఒక పథకం మహి ళలకే అందచేస్తునారని అన్నారు.అనంతరం ముగ్గుల పోటీల్లో గెలిచిన మహిళలకు బహుమతులను అందజే శారు. అదేవిధంగా కార్యక్రమానికి విచ్చేసిన మహిళలు అందరికీ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల ఎంపిపి హరిప్రసాద్ రెడ్డి , జెడ్పీటీసీ సంధ్య, వైస్ ఎంపీపీ సుజాత, ఎంపీటీసీ ఆనంద్ రావ్, వార్డ్ మెంబర్లు వైఎస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతిలో మహిళకు పూజనీయ స్థానం

: శ్రీ మాతా రమ్యానంద భారతి స్వామిని

- మహతిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- డా. కె.రాజేశ్వరిమూర్తికి శ్రీ పద్మావతి విద్యాప్రకాశిని అవార్డు

- ముగ్గురికి పద్మావతి అవార్డులు ప్రదానం

విశాలాంధ్ర - తిరుపతి : భారతీయ సంస్కృతిలో మహిళకు పూజనీయ స్థానం ఉందని, ఇక్కడ అణువణువునా స్త్రీ తత్వం ఇమిడి ఉందని రాయలచెరువులోని శ్రీ శక్తి పీఠం పీఠాధీశ్వరి శ్రీ మాతా రమ్యానంద భారతి స్వా మిని తెలియజేశారు. టిటిడి ఆధ్వర్యంలో తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ మాతా రమ్యా నంద భారతి స్వామిని అనుగ్రహ భాషణం చేస్తూ మహిళకు దక్కుతున్న ప్రాధాన్యత దృష్ట్యా భారతదేశంలో ప్రతిరోజు మహిళా దినోత్సవమేనని అన్నారు. మహిళామూర్తి అయిన శ్రీ వకుళా మాతకు ఇచ్చిన మాట కోసం శ్రీవారు కలియుగంలో అవతరించి భక్తులను రక్షిస్తున్నారని చెప్పారు. మహిళకు విద్య, వాక్ శక్తి, ఆరోగ్యం, ఆత్మబలం, పరాక్రమం లక్షణాలు ఉండాలని వేదాల ద్వారా తెలుస్తోందన్నారు. మానవశక్తికి దైవశక్తి తోడైతే అనుకున్న లక్ష్యాలు సాధించగలుగుతామన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం అరగంట పాటు ధ్యానం లేదా జపం చేయాలని చెప్పారు. తద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతంగా తయారవుతారని తెలియజేశారు. జేఈవో సదా భార్గవి మాట్లాడుతూ, మహిళలకు లభిస్తున్న ప్రాధాన్యంతోనే భారతదేశానికి అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తోందన్నారు. మహిళాశక్తిని జాగృతం చేయడానికే ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారని చెప్పారు. స్త్రీ చైతన్య స్వరూపమని, మహిళ ద్వారా కుటుంబం, తద్వారా సమాజం చైతన్యవంతం అవుతాయన్నారు. టీటీడీ లో 1542 మంది మహిళా ఉద్యోగులు చక్కగా పనిచేస్తున్నారని, వీరి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. మహిళా ఉద్యోగులకు క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు ఇటీవల మూడు రోజులపాటు కార్యక్రమం నిర్వహించామన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామన్నారు. మహిళకు అవమానం జరిగితే యుద్ధం ప్రారంభమవుతుందని గీతోపదేశంలో శ్రీకృష్ణుడు చెప్పిన మాటలను అందరికీ వినిపించారు.జేఈవో వీరబ్రహ్మం స్వాగతోపన్యాసం చేస్తూ, భగవంతుడు సృష్టిలో మహిళలకు ప్రముఖ స్థానం కల్పిం చారన్నారు . సృష్టికి మూలం మహిళ అని అన్నారు. మనకు కావాల్సిన జ్ఞానాన్ని సరస్వతి, సంపదను లక్ష్మీదేవి, శక్తిని దుర్గాదేవి ఇస్తారని తెలియజేశారు. టీటీడీ లో మహిళా ఉద్యోగులు చక్కగా పనిచేస్తూ సంస్థను ముందుకు తీసుకెళుతున్నారని చెప్పారు. మహిళా దినోత్సవం సందర్భంగా మొదటిసారి మహిళా ఉద్యోగులు రక్తదానం చేశారని, ఇది అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ సొంత ఆరోగ్యంపైన జాగ్రత్త వహించాలని కోరారు. జీవిత పరమా ర్థాన్ని తెలుసుకుని చిన్న విషయాలకు కోపం తెచ్చుకోకుండా సంతోషంగా, సంతృప్తిగా, శాంతంగా జీవితాన్ని సాగించాలని సూచించారు. టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి సతీమణి స్వర్ణలత మాట్లాడుతూ, వేదవతి, వకుళమాత , లక్ష్మీదేవి ఈ ముగ్గురు మహిళా మూర్తులకు ఇచ్చిన మాట కోసం వేంకటేశ్వర స్వామివారు శేషాచలంపైన అవతరించారని చెప్పారు. ఏ యుగంలో అయినా సనాతన ధర్మం మహిళకు పెద్ద పేసిందని చెప్పారు. పిల్లల పెంపకంలో మహిళలు జాగ్రత్త వహిస్తే సమాజంలో అత్యాచారాలు జరగవన్నారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన రేణిగుంట ఎలక్ట్రానిక్ మానుఫాక్చర్ క్లస్టర్ సిఈవో శ్రీమతి గౌతమి, సిఐడి మహిళా ప్రొటెక్షన్ సెల్ ఎస్పీ సరిత, జాతీయ హాకీ క్రీడాకారిణి కుమారి రజని , పారిశ్రామికవేత్త రత్నారెడ్డి, ప్రకృతి వ్యవసాయ రైతు శ్రీమతి ఓబులమ్మ, శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల విశ్రాంత తెలుగు విభాగాధిపతి డా.ప్రేమావతి ప్రసంగించారు.ఆకట్టుకున్న జ్యోతినివ్వాలి మహిళ గొప్పదనం, ఇంట్లో ఆడపిల్లల అవసరాన్ని గురించి టీటీడీ సివిఎస్వో శ్రీ నరసింహ కిషోర్ తల్లిదండ్రులు రచించిన గీతాన్ని వినిపిస్తూ మహిళా ఉద్యోగులందరూ దీపాలతో ప్రదర్శించిన దీప నివాళి ఎంతగానో ఆకట్టుకుంది.డా.కె.రాజేశ్వరిమూర్తికి శ్రీ పద్మావతి విద్యాప్రకాశిని అవార్డు టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మహిళ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు నడుం బిగించడంతోపాటు ఎంతోమంది విద్యార్థినులకు విద్యాబుద్ధులు నేర్పిన మొట్టమొదటి ప్రిన్సిపల్ డాక్టర్ కె.రాజేశ్వరి మూర్తికి శ్రీ పద్మావతి విద్యాప్రకాశిని అవార్డును టీటీడీ ప్రదానం చేసింది. డా.కె.రాజేశ్వరి మూర్తి తరఫున డా.ప్రేమావతి ఈ అవార్డును అందుకున్నారు.

బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఎంప్లాయిస్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్ యూనియన్ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ నందు కేక్ కట్ చేయడం జరిగింది ఈ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కర్లపూడి గోవింద స్వామి హాజరై మహిళల గురించి చర్చించడం జరిగింది. మహిళలకు రావాల్సిన 33% రిజర్వేషన్ను కోల్పోయారు మహిళలు స్వతంత్రంగా రాత్రి వేళ తిరిగి ఆస్కారం లేకుండా భయపడుతున్నారు ఇంకనూ మహిళలకు రావలసిన సదుపాయములన్నిటిని ఏఐటీయూసీ జిల్లా సమితి అనేక పోరాటములు చేసి మహిళలకు రావలసిన సదుపాయంలో కల్పించడం జరుగుతుంది. ఈనెల 13వ తేదీ జరుగు ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ తరఫున పోటీ చేయుచున్న వెంకటేశ్వర్ రెడ్డి పట్టభద్రుల తరఫున పోటీ చేయుచున్నారు కావున మొదటి స్థానపు ఓటును వెంకటేష్ రెడ్డి గారికి వేసి గెలిపించాలని కోరుతూ మహిళా దినోత్సవ సందర్భంగా ఏఐటియుసి సమితి తరఫున బిఎస్ఎన్ఎల్ మహిళలందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమమునకు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి గురప్ప నాగరాజు సుధాకర్ ప్రశాంతి బేబీ ప్రసన్నలక్ష్మి పుష్పలత మహేశ్వరి ఇంకనూ 15 మంది సభ్యురాలు పాల్గొనడం జరిగింది వీరందరికీ ఏఐటీయూసీ తిరుపతి జిల్లా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర -ఏర్పేడు: ఏర్పేడు మండలం రాజులపాళ్యం ఎస్టీ కాలనీ లో యువనేస్తం అసోసియేషన్ ఆధ్వ ర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి అని యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ మండల కోఆర్డినేటర్ అరుణ రాజులపాలెం ఎస్టీ కాలనీ మహిళలకు ఉత్తేజపరిచే విధంగా పలు ఆటల పోటీలు నిర్వహించి బహు మతులు ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ సంఘంలో మహిళలపై జరుగుతున్న దురాచారాలపై ప్రతి ఒక్కరూ పోరాడాలని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలంటే పురుషులతో సమానమైన విద్య అందించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు మాట్లా డుతూ మా కాలనీలలో చిన్నారులలో విద్యను ప్రోత్సహించడతో పాటు, మహిళలను ప్రోత్స హించడం కోసం ముగ్గుల పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహించి వారిలో నైపుణ్యత పెంపొందెలా కృషి చేస్తున్నం దుకు యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మునిశేఖర్‌కి మరియు యువనేస్తం టీమ్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువనేస్తం సభ్యులు, ఎస్టీ కాలనీ మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

కిషన్ రెడ్డికి ప్రపంచ వినియోగదారుల హక్కుల సదస్సుకు ఆహ్వానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత రాజధాని ఢిల్లీలో ఈ నెల 15న జరుగున్న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ సదస్సుకు హాజరు కావాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖా మంత్రి కిషన్ రెడ్డిని ఆహ్వానించారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను జాతీయ అధ్యక్షులు నాగేశ్వరరావు, దక్షిణ భారత దేశ బాధ్యులు బాలకృష్ణ బుధవారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని హైదరాబాదులో కలసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఎన్ సీఆర్ సీ చేస్తున్న సేవలను వారు వివరించారు. జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రాల్లో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సదస్సుకు తాను తప్పకుండా హాజరవుతానని ఆయన చెప్పారు. ఇందుకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఎన్ సీఆర్ సీ జాతీయ అధ్యక్షులు నాగేశ్వరరావు, దక్షిణ భారత దేశ ఇన్ ఛార్జి బాలకృష్ణ కృతజ్ఞతలు తెలియచేశారు.

స్కిమ్స్ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి సమీపంలో ఉన్న స్కిమ్స్ ఎంబీఏ, ఎంసీఏ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల కరస్పాండెంటు మిద్దెల హరి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు పారిశ్రామిక, బ్యాంకింగ్, నావికాదళం, శాస్త్ర పరిజ్ఞానం, వైమానిక, రాజకీయం మొదలగు రంగాలలో ఉత్తమ ప్రతిభ కనుపరుస్తున్నారని చెప్పారు. మహిళలందరూ దృఢ నిశ్చయం, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని ఆయన కోరుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి .గీతాదేవి, రోజాను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి నులు లఘు చిత్రాలు, నాటికలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కంచెర్ల శ్రీకాంత్‌కి మొదటి ప్రాధన్యత ఓటు వేసి గెలిపించండి

- అసనాపురం వెంకటేష్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మాజీ శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు అసనాపురం వెంకటేష్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలో పట్టభద్రులను కలిసి తెలుగుదేశం పార్టీ తూర్పు రాయలసీమ అభ్యర్థి కంచెర్ల శ్రీకాంత్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి నియంత పరిపాలనకు గుణపాఠం చెప్పే మొదటి అవకాశం ఈ పట్టభద్రుల ఎన్నిక అని అన్నారు. ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటర్ ఒకసారి ఆలోచించాలని వైస్సార్సీపీ ప్రభుత్వంలో యువతకు జరుగుతున్న అన్యాయం గురించి మీ ఓటుతో జగన్ కి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లల్లు యాదవ్, హర్ష చౌదరి, శశి కుమార్, ప్రదీప్, విష్ణు చౌదరి, శ్రీకాంత్, చందు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో హెరిటేజ్ కార్మికుడు మృతి



విశాలాంధ్ర -చంద్రగిరి: చంద్రగిరి మండలం కాశి పెంట్ల వద్ద గల హెరిటేజ్ డైరీలో కార్మికుడిగా పని చేస్తున్న తెలగంశెట్టి సురేంద్ర 48సం. మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు సమాచారం మేరకు వివరాలు ఇలా వున్నాయి. సురేంద్ర హెరిటేజ్ ఫ్యాక్టరీలో సుమారు 15 సంవత్సరాలుగా కార్మికుడుగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సెకండ్ షిఫ్ట్ డ్యూటీ కి వెళ్ళిన సురేంద్ర విధులు అనంతరం రాత్రి 10 గంటలకు ఇంటికి వచ్చి భోజనం చేస్తుండగా వున్నఫలంగా గుండె పోటుతో కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు 108 కు సమాచారం ఇవ్వగా వారు పరిశీలించి అప్పటి కే చనిపోయినట్లు ధ్రువీకరించారు. డైరీ జీఎం చంద్రశేఖర్ రావు, మేనేజర్ రవిశంకర్ లు మృతదేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. కాగా మృతునికి భార్య, ఇద్దరు కుమారులు వున్నారు. కుటుంబ ప్రధాన సంపాదనపరుడు చనిపోవడంతో ఆ కుటుంబం వీధిపాలయింది. హెరిటేజ్ ఫ్యాక్టరీ, ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - గూడూరు : మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు నెల్లూరు జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం సాయంత్రం గూడూరు రైల్వే స్టేషన్ కు విచ్చేశారు. గూడూరు మండల బిజెపి మాజీ అధ్యక్షులు నర్రా సంజీవయ్య నాయుడు, బీజేపీ నాయకులు పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. చెన్నై నుండి నవజీవన్ ఎక్ ప్రెస్ లో వెంకటాచలం వెళుతూ గూడూరు రైల్వే స్టేషన్ లో ఆగారు. వెంకయ్య నాయుడుకు గూడూరు రైల్వే పోలీస్ ఉన్నతాధికా రులు, రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ తో పాటు బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు.

జూమ్ యాప్ ద్వారా మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

విశాలాంధ్ర - తిరుపతి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తిరుపతిలోని మహిళలతో జూమ్ మీటింగ్లో శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారి బాగోగులు గురించి అడిగి తెలుసుకున్నారు మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పుష్పావతి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేశారు . జూమ్ మీటింగ్ లో మాట్లాడి మహిళా దినోత్సవం జరుపుకున్నా రాష్ట్ర కార్యదర్శి పుష్పవతి, మహిళలు పి.హేమ. సూర్య కుమారి. సుజాత. అనిత. రేవతి. భారతి. మంజుల. వసత. లత. రాములమ్మ. ప్రమీల. మరియు తెలుగుమహిళలు పాల్గొనడం జరిగింది.

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ దేశ చరిత్రలోనే సువర్ణ అధ్యాయం

విశాలాంధ్ర - గూడూరు : ఈ నెల 3, 4 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ దేశ చరిత్రలోనే ఓ ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోతుందని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు అన్నారు. బుధవారం గూడూరు సొసైటీలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో దీనిని సువర్ణ అక్షరాల్లో లిఖించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను శాసించే దిగ్గజ పారిశ్రామికవేత్తలందరూ ఈ సమ్మిట్ కు హాజరుకావడం ఈ సమ్మిట్ విశేషత అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో విశాఖలో నిర్వహించిన ఈ పారిశ్రామికవేత్తల సదస్సు మాత్రం దేశంలోనే ఒక సంచలనంగా నిలిచిందన్నారు. రిలయన్స్ గ్రూప్, బిర్లా, అదాని గ్రూపుల అధిపతులతోపాటు, ఎంతోమంది ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఈ సదస్సుకు హాజరై ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు రావడం ఎంతో గొప్ప విషయమన్నారు.దాదాపుగా 13.06 లక్షల కోట్ల రూపాయిల పెట్టుబడులు పెట్టి, తద్వారా 6.37 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను 900 ఎంఓయూలపై సంతకాలు చేశారన్నారు. ఇంత గొప్పగా పెట్టుబడులు పెట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పారిశ్రామికవేత్తలు ముందుకు రావడానికి ప్రధాన కారణం ఈ రాష్ట్ర నాయకత్వంపై ఉన్న నమ్మకమేనని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు చెప్పారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ నియామకాలు లేని పాలన

-డా.నివేదిత మోరె

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : అన్ని వృత్తులలో కంటే ఉపాధ్యాయ వృత్తికే అధిక ప్రాధాన్యం ఇచ్చే మహిళల అభిరుచిని చిన్నాభిన్నం చేసిన జగన్మోహన్ రెడ్డి ఉపాధ్యాయ నియామకాలు లేని పాలన అందిస్తూ ఉపాధ్యాయ శిక్షణ తీసుకున్న లక్షలాది మంది పట్టభద్రుల కడుపు కొట్టాడని శ్రీకాళహస్తి పురపాలక సంఘం 18 వార్డు మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శితో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో ఆవేదన వ్యక్తం చేశారు.గత నాలుగు సంవత్సరాలుగా అటు విద్యాశాఖలో ఖాళీగా ఉన్న లక్షకు పైగా ఉపాధ్యాయ నియామకాలు, ఇటు విశ్వవిద్యాలయాల లోని రెండు వేలకుపైగా అధ్యాపక నియామకాల భర్తీ చేయడానికి చర్యలు తీసుకోకుండా జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగ యువతీ యువకులకు తీరని ద్రోహం చేశాడని నారా లోకేష్ వద్ద నివేదిత మొర పెట్టుకున్నారు.ఈ సందర్భంగా డా.నివేదిత మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధ్యాయ మరియు అధ్యాపక నియామకాలు చేపట్టి ఉద్యోగార్థులకు న్యాయం చేయాలని విన్నవించగా నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని నివేదిత తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, తిరుపతి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉషా తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా కలశ పూజ



విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి నగరం ముత్యాలరెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన గౌరీ శంకర దేవాలయ ప్రతిష్టలో భాగంగా బుధవారం కలశపూజ శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ సందర్భంగా స్థానికులు సతీ సమేతంగా విచ్చేసి కలశపూజలో పాల్గొన్నారు. ఉదయం గణపతి పూజ, పుణ్యహవాచనం,ఋత్విక్ దారుణం, వ్యాస పూజ, నిత్యద్వార పూజ, కలశస్థాపన, ప్రధాన దేవతల ఆవాహనం, అగ్ని ప్రతిష్టాపన, గణపతి హెూమం, రుద్రహెూమం, దుర్గహెూమం, నవగ్రహహెూమం, సాయినాధ హెూమం, సకల పరివార దేవత హెూమాలు, లఘుపూర్ణాహుతి, నైవేద్యం, నీరాజనం, మంత్రపుష్పం వేడుకగా జరిపించారు. మ్యూహ మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ గ్రామోత్సవం వేడుకగా జరిపించారు. రాత్రి పుష్పాదివాసం,ధనాధివాసం, శయ్యాధివాసం, చతుర్వేద పుష్టి పారాయణ, ధర్బారు సేవా, నీరాజనం, మంత్రపుష్పం, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీరాములు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

మహిళలు అన్న రంగాల్లో ముందడుగు వేయాలి:డిఆర్డిఏ పిడి

విశాలాంధ్ర -చిత్తూరు: మారుతున్న కాలానికి అనుకూలంగా మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని చిత్తూరు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా చిత్తూరులోని డి ఆర్ డి ఎ సీడాప్ కార్యాలయం జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు అనేక కార్యక్రమాలను చేపట్టిందని వీటిని అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సీ డా ఫ్ ద్వారా గ్రామీణ నిరుద్యోగ మహిళలకు ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జె డి ఎం సరి తా రెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాలు మహిళలకు వరం లాంటిదని వీటి ద్వారా జీవితంలో స్థిరపడే అవకాశం ఉందని కావున ప్రతి ఒక్కరు ఈ శిక్షణ కార్యక్రమాలను సక్రమంగా వినియోగించుకొని జీవితంలో స్థిరపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన యువతలకు బహుమతులు ప్రధానం చేశారు.

ఎంఎల్సీ ఎన్నికల లో వైకాపా అభ్యర్థి ని గెలిపించాలి

విశాలాంధ్ర - రామకుప్పం : పట్టభద్రులు మరియు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైస్సార్సీపీ అభ్యర్థి శ్యామ్ ప్రసాద్ కు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి జెడ్పీటీసీ నితిన్ ఎంపీపీ సుబ్రహ్మణ్యం ఓటర్లను కోరారు బుధవారం మండల పరిధిలోని వీర్లమల, గుట్టూరు తాండా తదితర పంచాయతీ ల లో ఇంటింటికి తిరిగి ఎంఎల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న తూర్పు రాయలసీమ ఎంఎల్సీ ఉపాధ్యాయులు మరియు పట్టభద్రుల ఎన్నికల్లో శ్యామ్ ప్రసాద్ కు గెలుపించుకోవాలని వారు సూచించారు కార్యక్రమం లో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మురళి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రిమ్మర్స్ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పలమనేరు:గంగవరం మండలం లోని నడింపల్లి గ్రామంలో ఉన్న వికలాంగుల రిమ్మర్స్ స్కూల్ నందు మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిమ్మర్స్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ రిమ్మర్స్ స్కూల్ ను ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తవుతుందనారు.కాని ఎన్నో రకాలుగా వికలాంగుల పిల్లలతో మేము కష్టాలు పడి పిల్లలందరూ కూడా బాగా శుభ్రంగా ఆరోగ్యంగా ఉన్నారంటే దానికి కారణం స్కూల్ ప్రిన్సిపాల్ అయిన గాయత్రి గారే నని తెలపడం జరిగింది. జనవికాస సంస్థ అధ్యక్షురాలు డి ప్రమీల ఆమె చేస్తున్న సేవలను గుర్తించి అలాగే ఏఎన్ఎం అయినా మంగమ్మ గారిని ఆశ వర్కర్ నీరజ గారిని వీరి ముగ్గురిని దుశ్శాలువతో సన్మానించడం జరిగిందనారు. అనంతరం ప్రమీల మాట్లాడుతూ... భవిష్యత్తులో వృద్ధాశ్రమం కూడా పెట్టాలని తెలియపరిచారు. అదేవిధంగా మీరు చేస్తున్న సేవ దేవుని కార్యక్రమం ఇప్పుడు 25 సంవత్సరాల పూర్తి చేసుకున్నారు. ఇంకా 100 సంవత్సరాలు ఈ దివ్యాంగుల పిల్లలకు వృద్ధులకు మరెన్నో సేవలు చేయాలని మీ స్కూల్ కోసం నేను సాయశక్తుల మేరకు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. మరి అక్కడ పనిచేస్తున్న వారందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంగమ్మ మాట్లాడుతూ... కరోనా టైంలో పిల్లలకు అందుబాటులో ఉంటూ వారికి సరైన టైంలో వాక్సినేషన్ చేయడము వారికి కావలసిన మందులు ఇవ్వడము ఇలాంటి విషయాల్లో కూడా సహాయం చేశారు. మానవతా దృక్పథంతో మేము ఖచ్చితంగా మీకు సహాయం చేస్తామని నర్సు కూడా చెప్పడం జరిగిందనారు. ఈ కార్యక్రమంలో రిమర్స్ స్టాప్ పిల్లలందరూ పాల్గొనడం జరిగిందనారు.మాకు సన్మానించిన డైరెక్టర్ డాక్టర్ సుధాకర్,గాయత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

స్త్రీ శక్తిని గుర్తించడానికి ఒక్కరోజు సరిపోదు

విశాలాంధ్ర - కార్వేటినగరం : స్త్రీ శక్తిని గుర్తించడానికి ఒక్కరోజు సరిపోదని, కొన్ని యుగాల నుండి నేటి వరకు స్త్రీ తత్వాన్ని, అమ్మతనంలోని ప్రేమ మూర్తిని, అక్క, చెల్లెలు లోని అనురాగాన్ని, భార్యలోని అనుబంధాన్ని ఆరాధించడానికి ఒక్కరోజు సరిపోదని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్, వుమన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో కళాశాల లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయులురెడ్డి మాట్లాడుతూ ప్రతి పనిలో మగజాతితో సమానంగా స్త్రీలు చేయగలరని, వారికున్న యుక్తిని, శక్తిని ఉపయోగించుకునే ప్రపంచ దేశాలు సైతం అభివృద్ధి పథంతో ముందుకు దూసుకుని వెళుతోందని కొనియాడారు. అనంతరం వుమన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సి.ఎన్. లత ఆధ్వర్యంలో విద్యార్థులు సాంస్కృతిక పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ధనంజయులు రెడ్డి విద్యార్థుల చేత లింగ వివక్షను రూపుమాపుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బాల సుబ్రమణ్యం ఆచారి, విష్ణుప్రియ, లావణ్య, భార్గవి, నర్మద, కళాశాల సిబ్బంది. పావులూరి అశ్విని, గీత, అరుణ, జేకేసి మెంటర్ లోకేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

జై కిసాన్ ఉత్పత్తుల సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - వి. కోట.. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా బుధవారం జై కిసాన్ ఎరువుల ఉత్పత్తుల సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని లో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల వ్యవసాయ శాఖ అధికారి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళలు నేడు నేల నుండి నింగి వరకు అన్ని రంగాల్లోనూ ముందున్నారన్నారు. అదే విధంగా మహిళలు రైతులు గానూ రాణిస్తున్నారని పేర్కొంటూ మహిళా రైతులు ఎదుర్కొన్నటువంటి సమస్యలపై అవగాహన కల్పించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో చిన్నతనంలోనే తల్లిదండ్రులు పిల్లలకు వివాహాలు చేసేవారని ప్రస్తుతం ప్రాపంచిక చైతన్యం వల్ల ప్రతి ఆడపిల్ల చదువుకోవాలని ముందుకు రావడం గొప్ప మార్పుఅన్నారు. కార్యక్రమంలో జువారి కంపెనీ చిత్తూరు జిల్లా మేనేజర్ పవన్ కుమార్ యాలకుల్లు పంచాయతీ ఎంపీటీసీ విజయశాంతి కృష్ణ గౌడ్, క్షేత సహాయకుడు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు

హుండీ లెక్కింపు ద్వారా వినాయక స్వామి ఆదాయం 85,43,390 రూపాయలు

విశాలాంధ్ర-ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు హుండీ లెక్కింపు ద్వారా 13 రోజులకు గాను 85,43,390 రూపాయలు, అలాగే బంగారం 40 గ్రాములు, వెండి ఒక కేజీ 50 గ్రాములు, ఫారిన్ కరెన్సీ యూఎస్ఏ డాలర్స్ 697, ఇంగ్లాండ్ పౌండ్స్ 50, సింగపూర్ డాలర్స్ 10, మలేషియా రింగ్ ట్స్ 6, యూఏఈ దినర్ ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు విద్యాసాగర్ రెడ్డి, హేమమాలిని, పర్యవేక్షకులు శ్రీధర్ బాబు, కోదండపాణి, శ్రీనివాస్, రవి, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్ సి రమణారెడ్డిని గెలిపించండి

పలమనేరు-విశాలాంధ్ర : ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి అభ్యర్థి ఎల్. సి. రమణారెడ్డిని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గం నుంచి గెలిపించడానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పాండురంగవర ప్రసాదరావు కోరారు. బుధవారం ఆయన పలమనేరు, గంగవరం మండలంలోని ఉపాధ్యాయ ఓటర్లను ఎల్.సి.రమణారెడ్డి గెలుపుకు కృషి చేయాల్సిందిగా ఉపాధ్యాయులను అభ్యర్థించారు. విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు మెజారిటీ ఉపాధ్యాయ సంఘాలు మరియు తెలుగుదేశం పార్టీ మద్దతిస్తున్నటువంటి ఎల్ సి రమణారెడ్డిని గెలిపించాలన్నారు.

వెక్కిరిస్తున్న శిలాఫలకాలు-విస్తుపోతున్న ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర - వి. కోట : ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే శిలాఫలకాలలో అనేక చోట్ల ప్రజా ప్రతినిధుల పేర్లు మర్చిపోవటం లేక పేర్లు కింద మీద అవ్వటం లాంటి ప్రోటోకాల్ సమస్యలు తలెత్తడం చూశాం. ప్రస్తుతం వింతలు విశేషాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. మండలంలోని కృష్ణాపురం పంచాయతీ కేంద్రంలో ఇటీవల ఏర్పాటు చేసిన శిలాఫలకం లో అదే పంచాయతీకి చెందిన స్థానిక సర్పంచు పేరునే మార్చేసి శిలాఫలకం ఏర్పాటు చేయడం గమనార్హం వివరాల్లోకి వెళితే నాడు - నేడు మన బడి మొదటి ఫేస్ కింద కృష్ణాపురం పంచాయతీ కేంద్రంలోని ప్రాథమిక తెలుగు పాఠశాలలో సుమారు 20.88 లక్షల నిధులతో పనులు చేసినట్లు ప్రారంభోత్సవ శిలాఫలకం ఏర్పాటు చేశారు. అయితే ఆ శిలాఫలకంలో ఆ గ్రామ సర్పంచ్ పేరు సి. రమేష్ కు బదులుగా సి. సురేష్ అని పేరు ముద్రించడం గమనించి అవాక్కయిన సర్పంచ్ రమేష్ వెంటనే మండల విద్యాధికారికి ఫోను ద్వారా ఇలా ఎందుకు జరిగిందని ప్రశ్నిస్తే ఎమ్మెల్యే గారు పంపారు అనే సమాధానం వచ్చిందన్నారు. ఎంపీడీవో అందుబాటులోకి రాకపోవడంతో ఏఇ పిఆర్ కు ఫోను చేసి అడిగితే అదే శిలాఫలకంలో ఏఇ పేరులోనూ అక్షర దోషాలున్నాయి నేను ఎవరితో చెప్పుకోవాలని అన్నారట. సంక్షేమ పథకాల ఏర్పాటు సమయాల్లో అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం పై ప్రజా ప్రతినిధులు విస్తుపోతుండగా ప్రజలు ఈ వింతలు చూసి నవ్వుకుం టున్నారు. కాగా ఈ శిలాఫలం లో తన పేరును మార్చి ముద్రించడంపై స్థానిక సర్పంచ్ రమేష్ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెల్లనున్నట్లు తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి గెలుపు తధ్యం

సన్నాహ సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి గెలుపు తధ్యమని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తేల్చి చెప్పారు. బుధవారం సత్యవేడు బేరి శెట్టి కళ్యాణ మండపంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టభద్రుల సన్నాహ సమావేశం జరిగింది.ముఖ్య అతిథులుగా పట్టభద్రుల నియోజవర్గ పరిశీలకులు రమణారెడ్డి,సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల నాయకులు,మాస్టర్ స్కూల్ అధినేత చంద్రశేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ పట్టభద్రుల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్యాం ప్రసాద్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు.దీనిపై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. నియోజవర్గంలో 7500 పట్టభద్రుల ఓటర్లు ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు.సమయం తక్కువగా ఉన్నందువల్ల పార్టీ నాయకులు ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచుకొని ప్రతి పట్టభద్రుని కలిసి ఓటును అభ్యర్థించాలన్నారు. దీనిపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాల్సి ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలిచే సత్తా లేదని ఆయన తేల్చి చెప్పారు.ఇప్పటికే ఆ పార్టీకి దిశా నిర్దేశం చేసే నాయకులు కరువైనట్టు ఆయన ఎద్దేవా చేశారు.ఎంపీటీసీ ఎన్నికల తరహాలోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థులు గెలుపును ఎవరో ఆపలేరు అన్నారు.నియోజవర్గ ఎమ్మెల్సీ పరిస్థితులు రమణారెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డికి ఒకటవ ప్రాధాన్యత ఓటు వేయించాలా కృషి చేయాలి అన్నారు. ఇందుకోసం పట్టభద్రుల ఓటర్ లిస్టు పార్టీ శ్రేణులకు అందరికీ అందించమన్నారు.వీటిని అందుబాటులో ఉంచుకొని ఆయా పార్టీ నాయకులు స్థానికంగా ఉన్న పట్టభద్రులను కలిసి ఓటును అభ్యర్థించాలన్నారు.ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ వెంకటరత్నం,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్, మాస్టర్ స్కూలు అధినేత శ్రీనివాసులు రెడ్డి, ఎంపీటీసీలు సరవన, రాబర్ట్, సర్పంచులు రవి రెడ్డి, మధురాజు, శేఖర్,రూబెన్, ఆస్పత్రి సలహా సంఘం సభ్యులు గోవిందస్వామి,వైఎస్ఆర్సిపి నాయకులు పరంధాం,శ్రీనివాసులు రెడ్డి, ఢిల్లీబాబు యాదవ్,సురేష్ కుమార్,ఆనంద రెడ్డి పలువురు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో మహిళా దినోత్సవం

పలమనేరు - విశాలాంధ్ర:ఎక్కడ స్త్రీ పూజింపబడి గౌరవింపబడుతుందో ఆ కుటుంబం ఆదేశం పురోగతి సాధిస్తుందని మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి సతీమణి రేణుకా రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మహిళా ప్రాముఖ్యతపై వివరించారు. మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ పూర్తి సమానత్వం ఇంకా కనిపించడం లేదన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా నాయకురాళ్లు ఆమెకు శాలువా కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మానిం చారు. అనంతరం ఆమె కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్ సునీత నాగ రాజు, తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, నియోజకవర్గ అధ్యక్షురాలు శివకుమారి, బేబమ్మ,జయలక్ష్మి, పట్టణమహిళానాయకురాళ్లుప్రమీలమ్మ, సరస్వతి, పర్వీన్ పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలుపుకు ప్రచారం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసిపి అభ్యర్థుల గెలుపు కోరుతూ రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్ ఆధ్వర్యంలో బుధవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. కల్లూరు పంచాయతీ పరిధిలో పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ పాలనలోనే ఉద్యోగ అవకాశాలు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేంద్రనాథ్ రెడ్డి, సర్పంచ్ ఎన్. ఏ షూకూర్, ఎంపీటీసీ రెడ్డి అహ్మద్, స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.ఎస్ రెడ్డి ప్రకాష్, కాణిపాకం ఆలయ కమిటీ సభ్యులు మువ్వల నరసింహులు శెట్టి, సచివాలయాల కన్వీనర్ మురవత్ భాషా, మాజీ ఎంపిటిసి మునీర్ ఖాన్ ,నాయకులు నాదముని రెడ్డి, గోవిందరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, షౌకత్ అలీ, మలిగేలి షాజహాన్, ఇలీయాజ్, ఫయాజ్, మహమ్మద్ అలీఫ్, న్యామతుల్లా, షారుక్ ,షఫీ ,ఎస్ఎం షఫీ, మహబూబ్ బాషా రహంతుల్లా పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం కల్లూరు గ్రామం లో గల వీ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల నందు అంతర్జాతీయ లియో సంస్థ ఆధ్వర్యం లో కరెస్పాండంట్ సురేష్ బాబు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాల బాలికల భవిష్యత్తును తీర్చిదిద్దడం లోనూ భావి భారత పౌరులుగా తీర్చి దిద్దడం లోనూ ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి తగిన ప్రోత్సాహం అందించడం లోనూ ప్రముఖ పాత్ర వహిస్తున్న మహిళా అధ్యాపకులను లియో క్లబ్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపి బహుమానాలు అందజేసి వారి ఆశీర్వాదాన్ని పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో లియో క్లబ్ అధ్యక్షులు హేమంత్ కుమార్.. కోశాధికారి మణికంఠ... ఉపాధ్యక్షులు సాయి మోహిత్ మరియు లియో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఫ్లూయిడ్ జ్వరాలపై అపోహలు వద్దు

విశాలాంధ్ర-కార్వేటినగరం: ఫ్లూయిడ్ జ్వరాలపై ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్3, ఎన్2 వైరస్ వల్ల జ్వరం, గొంతు నొప్పి, వళ్లు నొప్పులు తీవ్రమైన తల నొప్పి వంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స పొందాలని సూచించారు. ఈ వైరస్ వల్ల కలిగే ఇబ్బందులు వారం రోజుల పాటు ఉంటుందని ఎవ్వరూ ఆపోహలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ఆయన వెంట డాక్టర్ పాండియన్, పర్యవేక్షకులు అంబారిషీరాజు. పలువురు వైద్య సిబ్బంది,ఉన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్లను పరిశీలిస్తున్న జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు.

చిత్తూరులో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు నగరంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఎస్ టి యు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కుమారి అధ్యక్షతన ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఎస్సైలు వసంతకుమారి ,నాగ సౌజన్య ,కార్పొరేటర్ కేపీ లత ,మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్వర్ణలత అంగనవాడి కార్యకర్తల నేతలు ప్రేమ ప్రభావతి ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజ్ తదితరులు మహిళలు పాల్గొన్నారు. అలాగే నగరంలో దిశా పోలీస్ స్టేషన్లో అదనపు ఎస్పీ జగదీష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దిశ పోలీస్ స్టేషన్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పనిచేస్తున్న మహిళా పోలీసులకు బట్టలు స్వీట్స్ అందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు డిఎస్పి శ్రీనివాస్ మూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. విజయం డిగ్రీ కాలేజీలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పందన ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శ్యామల మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఆత్మ ధైర్యంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయం విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శైలజ మూర్తి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నగర మాజీ మేయర్ కటారి హేమలత ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూమ్ మీటింగ్ ద్వారా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ కార్యాలయంలో లీ నా రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.

ఎమ్మెల్సీగా వైసీపీ అభ్యర్థి పేర్నాటిని గెలిపించండి

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ బలపరుస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కొర్ల వెంకట్ నారాయణ ముదిరాజ్ కోరారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన సాగుతోందన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువకావాలంటే పెద్దల సభకు పేర్నాటిని పంపించాల్సిన అవసరం ఉందన్నారు. పేర్నాటి విజయమే లక్ష్యంగా వైసీపీ అధిష్టానం పిలుపుమేరకు ముదిరాజ్ కార్పొరేషన్ తరపున తూర్పు రాయలసీమ ప్రాంతంలో విరివిగా పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను ముదిరాజ్ సామాజిక వర్గం ప్రతిష్టాత్మంగా తీసుకొని పేర్నాటిని అఖండ మెజారిటీతో గెలిపించి జగన్ కు బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నేతలు ధనుంజయ రెడ్డి, శేఖర్, రాజేంద్రప్రసాద్, ప్రసాద్, గురు స్వామి, చిన్న, శ్రీనివాసులు, రఘు రామయ్య, గంగాధరం పాల్గొన్నారు.

శ్రీసిటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర- సత్యవేడు: శ్రీసిటీలోని పలు పరిశ్రమల్లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక బిజినెస్ సెంటర్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అకార్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ బృందా త్యాగరాజన్, మమతా సన్నారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వివిధ సవాళ్ళను అధిగమిస్తూ అభివృద్ధి పథంలో అడుగు లేస్తున్న మహిళలనుఅభినందిస్తూ, వారికి మద్దతుగా అంతర్జాతీయంగా మహిళా దినోత్సవం జరుపుతున్నారనిబృందా త్యాగరాజన్పేర్కొన్నారు. లింగ వివక్షతచూపనిశ్రీసిటీ పారిశ్రామిక సంస్థలనుకొనియాడుతూ, ఇక్కడ తయారీ పరిశ్రమలలోపెద్ద సంఖ్యలోమహిళా శక్తిని ప్రోత్సహిస్తున్న శ్రీసిటీ యాజమాన్యాన్ని అభినందించారు.ప్రపంచ దేశాలకు ఈ రోజు మాత్రమే మహిళా దినోత్సవం కానీ, ఇంటా బయట ప్రతిచోటా మహిళల ప్రమేయ మున్న భారతదేశంలో ప్రతిరోజుమహిళా దినోత్సవమేఅంటూ మమతా సన్నారెడ్డి వ్యాఖ్యానించారు.మహిళా శ్రామిక శక్తి మారుతున్న భారతదేశ ముఖచిత్రానికి సూచికగా ఆమె అభివర్ణించారు. శ్రీసిటీ విజయం వెనుక మహిళా ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నందుకుచాలా సంతోషంగా ఉందన్నారు.శ్రీసిటీలో మహిళా ఉద్యోగులకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

డిఆర్డిఏ సిబ్బందికి రాష్ట్ర అవార్డులు

విశాలాంధ్ర -చిత్తూరు: ఉత్తమ ప్రతిభ చూపిన చిత్తూర్ గ్రామీణ అభివృద్ధి సంస్థకు చెందిన ముగ్గురికి రాష్ట్ర స్థాయి అవార్డు లు దక్కాయి. బుధవారం విజయవాడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన సదస్సులో స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు సెర్ఫ్ ఇంతియాజ్ లు చిత్తూరు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కు చెందిన ఏపీఎం హేమ, యాదమరి పాల శీతలీకరణ లో విధులు నిర్వహిస్తున్న కల్పలత, తవణంపల్లి మండల సిసి ఉష ల కు అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారి సేవలను ఉన్నతాధికారులు ప్రశంసించారు. జిల్లా గ్రామీణ సంస్థకు చెందిన ముగ్గురు ఉద్యోగులకు రాష్ట్ర స్థాయిలో అవార్డులు రావడం పట్ల డిఆర్డిఏ పిడి తులసి వారిని ప్రత్యేకంగా అభినందించారు.

మదర్ థెరిసా పాఠశాలలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-పెద్దపంజాణి : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మదర్ థెరిసా పాఠశాల లింగాపురం నందు పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం రవీంద్ర బాబు గారు మదర్ థెరిసా సంస్థల యందు పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులు సుమారు 200 మంది ఉపాధ్యాయినులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్స్ పంచి, దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భారత దేశంలో మహిళలందరూ సామాజిక,ఆర్థిక, సాంస్కృతిక విజయాలు పొందాలని వారికున్న హక్కులను వినియో గించుకుని, తమ కర్తవ్యాలను చిత్తశుద్ధితో నిర్వహించి, దేశాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కుమారి శ్రేయ, డీన్ డాక్టర్ మధుసూదనారెడ్డి, ప్రిన్సిపాల్ దేవిడ్ మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు నగరంలోని విజయం ద స్కూల్లో బుధవారం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ విశేషంగా ఆకట్టుకుంది. ఈ పాఠశాలలో చదువుతున్న మూడో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులు తయారుచేసిన150 నమూనాలను ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించారు. ఇందులో స్పేస్ సెటిల్, హైడ్రాలిక్ జాక్, మానవ అవయవాలు అవి పనిచేసే విధానం,, సౌర శక్తి ఉత్పాదన వాటి వినియోగం, వ్యవసాయం పాత పద్ధతులు అధునాతన పద్ధతులకు చెందిన నమూనాలు విశేషంగా ఆకట్టుకు న్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శైలజ మూర్తి మాట్లాడుతూ నేటి ఆధునిక టెక్నాలజీలో సైన్స్ విద్యార్థులకు అపారమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని వీటిని అందుపుచ్చుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజో మూర్తి, పాఠశాల అధ్యాపకురాలు శ్రీదేవి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్సీగా శ్రీకాంత్‌ను గెలిపించండి

విశాలాంధ్ర - కార్వేటినగరం : టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా కంచర్ల శ్రీకాంత్ కు ఒకటవ నెంబర్ పై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని బుధవారం 6వేటినగరంలో టిడిపి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో శ్రీకాంత్ కు ఒకటవ నెంబర్ పై ఒకటి సంఖ్య వేసి గెలిపించాలని అభ్యర్థులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, జీడి నెల్లూరు బీసీ సెల్ అధ్యక్షుడు రవి యాదవ్, టిడిపి సీనియర్ నాయకుడు వాసుదేవ రెడ్డి, మాజీ సర్పంచ్లు తిరుమలనాద్, దామోదరం, మాజీ ఎంపిటిసి మోహన్, నాయకులు చందాని, గురువర్మ, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రచారం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ కంచర్ల శ్రీకాంత్ కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ టిడిపి నాయకులు కార్యకర్తలు బుధవారం ముమ్మారంగ ప్రచారం చేపట్టారు. పట్టభద్రులను కలిసి శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు ఈ రామనాథ నాయుడు ,మండల ఉపాధ్యక్షులు ఇనయతుల్లా ,మండల కార్యదర్శి రమేష్ , రాజంపేట కార్యనిర్వహణ కార్యదర్శి సుబ్బారెడ్డి , లెక్కల ధనంజయ నాయుడు ,ఎంపీటీసీ సింధురవి ,కుమార్ రెడ్డి, మల్లెల సురేష్ ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచార కమిటీ నెంబర్ అన్సర్ భాష , రాజేష్,మదన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థినీ గెలిపించండి

విశాలాంధ్ర - పుంగనూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్ను గెలిపించాలని కోరుతూ నియోజవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు నేతృత్వంలో పార్టీ నాయకులు కార్యకర్తలు బుధవారం రోజున ముమ్మరంగా ప్రచారం చేయడం జరిగింది పట్టబద్ధులను కలుసుకొని తెలుగుదేశం పార్టీకి మీ అమూల్య ఓట్లు వేసి రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో యువతపై అవలంబిస్తున్న విధానాలను గుర్తించుకొని యువత నిరుద్యోగులు ఉద్యోగులు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థునీ గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిశీలకులు మేక ఆనంద సాగర్ పార్టీ నాయకులు సి వి రెడ్డి ప్రేమ్ కుమార్ నాయుడు గాజుల రమణ హేమాద్రి వరదరాజులు నాగ నూరుల్లా షామీర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అన్నివేళలా అండగా ఉంటా: బృందమ్మ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మహిళలకు అన్ని వేళలా అండగా ఉంటానని దివంగత రాష్ట్ర మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ భరోసా ఇచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో బుధవారం తెలుగు మహిళల ఆధ్వ ర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడు కలు నిర్వహించారు. ఈ వేడుకలకు బొజ్జల బృందమ్మ ముఖ్య అతిథిగా హాజర య్యారు. తెలుగు మహిళలతో కలసి ఆమె కేక్ కట్ చేసి సంబరాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బొజ్జల బృందమ్మ మాట్లా డుతూ... ఇటీవల కాలంలో మహి ళలకు రక్షణ కరువవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం అత్యాచార వార్తలు మనం చూస్తున్నామన్నారు. బాలికలపై కూడా అత్యాచారాలు జరగడం ఆందోళన కలిగించే అంశమన్నారు. రేణిగుంట మండలంలో కూడా ఓ బాలికపై గత ఏడాది అత్యాచారం జరిగిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. శ్రీకా ళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాలల్లో మహిళలకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని ఆమె కోరారు.వాట్సాప్‌లో సమాచారం ఇచ్చినా తాను అక్కడకు వచ్చి సమస్య పరిష్కా రానికి కృషి చేస్తానని హామీ ఇచ్చా రు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రశ్నించే మహిళలపై పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 70 ఏళ్లు దాటిన వృద్ధ మహిళలపై కూడా అక్రమ కేసులు పెట్టడం చాలా బాధాకరమన్నారు. తనతో ఫోటో దిగిన మహిళలపై కూడా అధికార పార్టీ వారు వేధింపులకు పాల్పడు తున్నారని ఆమె చెప్పారు. మహిళలకు అండగా నిలిచే తనపై కూడా అక్రమ కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదన్నారు. మహిళలకు న్యాయం చేయడానికి తాను దేనికైనా సిద్ధంగా ఉంటానని ఆమె స్పష్టం చేశారు. గోపాలన్న, హరిన్న లేని లోటు పూడ్చలేనిదన్నారు. వారి బాధ్యతలను తాను తీసుకుని నియోజకవర్గం ప్రజలకు న్యాయం చేస్తానని బొజ్జల బృందమ్మ భరోసా ఇచ్చారు. ముఖ్యంగా మహిళలకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. కాగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో బొజ్జల బృందమ్మ తెలుగు మహిళలతో కలసి పాల్గొన్నారు. ఇక బొజ్జల బృందమ్మ సమక్షంలో మాధవి అనే మహిళ టీడీపీలో చేరారు. ఈసమావేశంలో తెలుగు మహిళలు సుమ తమ్మ, రేణుకమ్మ, మల్లీశ్వరమ్మ, చంద్రమ్మ, దుర్గమ్మ, కృష్ణ వేణి, కుమారి, శ్రీ లక్ష్మి, ఊహ, జయశ్రీ, సునీత, సునీమా, చంద్రకళ, రమాదేవి, సుభాషిణి, మాధవి, సంధ్య, భారతి పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం కొత్తపేటలో ఉన్న ఎన్జీవో హోమ్ లో ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా యూనిట్ అధ్యక్షులు జేఏసీ చైర్మన్ సి.చెం చురత్నంయాదవ్, కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినో త్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహి ళల కు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందచేశారు. ము ఖ్యంగా ఆటల పోటీల్లో టగ్ ఆఫ్ వార్, స్లో రన్నింగ్ పోటీలను నిర్వహించి గెలు పొందిన వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఏపీ ఎంప్లాయిస్ పంచాయతీరాజ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.చెంచురత్నం యాదవ్, ప్రధాన కార్యదర్శి నాగరాజులు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో అన్ని రం గాల్లో మహిళలు రాణిస్తున్నారని మహిళలే మహారాణులు అన్నారు. కాగా ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించి దుశ్శాలువ, మెమెం టోను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ఉపా ధ్యక్షు లు సురేష్, తాతాభాయ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మీదేవి, పెన్షనర్ల సంఘం కార్య దర్శి వెంకయ్య, ఉషారాణి, సుహాసిని, లహరి, గణేష్, మంగమ్మ, కామాక్షి, భక్తవ త్సలం, సత్యవేణి, రమణ, జహీర్, కవిత, సురేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా జేఏసీచైర్మన్‌చెంచురత్నంయాదవ్,కార్యదర్శి నాగరాజును మహిళలు సత్కరించారు.

కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించుకుందాం

- ఎంజీఎం హాస్పిటల్‌లో టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించు కుందాం అంటూ ఎంజీఎం హాస్పి టల్ నందు టిడిపి నాయకులు పట్టభద్రుల ఓటర్లను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీకాళహస్తి నియో జకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దిశానిర్దేశముతో బుధవారం శ్రీకాళ హస్తి పట్టణములోని ఎంజీఎం నందు పట్టభద్రుల ఓటర్లను కలసి, టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి మిన్నల్ రవి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి పాలకమండలి మాజీ సభ్యులు కాసరం రమేష్, వాకిచర్ల గుర్రప్ప శెట్టి, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి షకీర్ అలీ, శ్రీకాళహస్తి కో. ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ డి.వి.నారాయణ, మాజీ సభ్యులు ఖాదర్ బాష, వజ్రం కిషోర్, ధిలీప్, ఊహ, జయశ్రీ, తిరుపతి పార్లమెంట్ ఎస్టి సెల్ అధ్యక్షులు సుబ్బయ్య, కన్నవరం హరిబాబు, యూనిట్ ఇంచార్జ్ కరీం, జిలాని బాష, పసల రామకృష్ణ, వెంకయ్య, మునిరాజ యాదవ్, పురుషోత్తం నాయుడు, మణి, రఫీ, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

'విశ్వభారతి'లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలో గల విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం కరస్పాండెంట్ దేరంగుల శోభ అధ్యక్షతన, ప్రధానోపాధ్యాయులు దేరంగుల శ్రీధర్ ఆధ్వర్యంలో అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘ నంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కరస్పాం డెంట్ దేరంగుల శోభ మాట్లా డుతూ... స్త్రీ శక్తి స్వరూపిణి అని... స్త్రీ ఓ మహి ళగా, తల్లిగా, సోదరిగా కుటుం బంలోను , సామాజిక అబి వృద్ధి లోను శక్తివం తమైన పాత్ర పోషించుతు న్నదన్నా రు. మన దేశం ప్రాచీన కాలం నుంచి మాతృ స్వామ్య వ్యవస్థకు ప్రాధాన్యత కల్పించిందన్నారు. ఇక స్త్రీలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని ఆమె కోరుకున్నారు. ఇక ప్రధానోపాధ్యాయులు దేరంగుల శ్రీధర్ మాట్లాడుతూ... సామాజిక అభివృద్ధిలో స్త్రీలు భాగస్వామ్యం ఎంతో ఉందన్నారు. ప్రతి ఒక్కరూ స్త్రీల పట్ల గౌరవభావం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, స్వర్ణలత, సుభాషిణి, చంద్రకళ, భార్గవి, నూర్జహాన్ , అశ్విని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్టీయూలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - వెంకటగిరి: ఎస్టీయూ వెంకటగిరి ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో కాలనీలో ఎస్టీయూ తిరుపతి జిల్లా మహిళా కన్వీనర్ శ్రీమతి రేణుకాదేవి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటగిరి జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి అ నూష మాట్లాడుతూ మహిళా చైతన్యం బాగున్నప్పుడే సమాజం పురోగమి స్తోం దని తెలియజేశారు. మహిళా చట్టాలు,బాలల హక్కులు గురించి వివరిం చారు. న్యాయమూర్తులుగా తమ కంటే గురువులుగా మీరే ఉత్తమ సమాజాన్ని ప్రభావితం చేస్తారని,అన్ని వృ త్తులు వారిని తయారు చేసే గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని కొనియా డారు.తిరుపతి జిల్లా కన్వీనర్ గా రేణుకాదేవి మాట్లాడుతూ నేడు చట్టసభల్లో, ముఖ్యమంత్రులుగా, ప్రధాన మంత్రులుగా పరిపాలించే స్థాయిలో మహిళలు మహిళా సాధికారత సాధించామని చెప్పారు.జిల్లా కార్యదర్శి సునీత మాట్లాడుతూ నేడు ఆకాశమే హద్దుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. సదరు కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు అందరినీ ఎస్టీయూ పక్షాన ఘనంగా సత్కరించారు.

మహిళల నిర్ణయాలను మనం గౌరవించాలి : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : భారతదేశంలో వేద కాలం , పురాణ కాలాలలో మహిళలు అన్ని రంగాలలో గౌరవింపబడే వాళ్ళని, మధ్యయుగంలో మహిళల ప్రాధాన్యత తగ్గడం , అనంతరం మనకు స్వాతంత్రం వచ్చిన తరువాత బిఆర్ అంబేద్కర్ సమానత్వం కోసం రాజ్యాంగంలో అనేక ఆర్టికల్స్ మహిళల కోసం సమానత్వం కల్పించడంతో పురాణ , వేద కాలం నాటి మహిళలకు వున్న గౌరవం నేడు మహిళలకు దక్కుతున్నదని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం ఉదయం స్థానిక న్యూ బాలాజీ కాలనీలో మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఎంప్లాయిస్ మహిళా విభాగం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్య విషయాలపై దృష్టి పెట్టాలని అప్పుడే విద్యలోనూ, ఆర్థికంగా కుటుంబం , సమాజం బల పడుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడి ఇంటికే పరిమితం కాకుండా ఇంటి పనులతో పాటు ఆర్థిక కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల పని భారం పెరుగుతుందని అందుకే తప్పనిసరి మొదటి ప్రాధాన్యత మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని అన్నారు. తిరుపతి జిల్లా ఏర్పడిన 9 నెలల కాలంలో మెడికల్ రికార్డుల మేరకు జిల్లాలో రెండింత 3 వంతు అంటే దాదాపు 12 లక్షల మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయని గుర్తించడం జరిగిందని, అందులో మహిళ లు 45 సంవత్సరాల పైబడిన వారికి 80% మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయని అన్నారు. ఆసుపత్రుల్లో వైద్యం కోసం వస్తున్న వారు రెండు , మూడు దశలలో రావడం జరుగుతున్నదని అది ప్రమాద స్థాయి అన్నారు. మొదటి దశలోనే గుర్తించడానికి తిరుపతి జిల్లా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి , సంవత్సరములోపు పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించామని ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మొదట పైలెట్ ప్రాజెక్టుగా తిరుపతి , విశాఖపట్నం లను ఎంపిక చేసిందని త్వరలో కార్యచరణ అమలు కానున్నదని అన్నారు. అన్ని శక్తులు మహిళల్లో ఉన్నాయని గ్రహించాలని పిల్లలకు భయం కాదు గౌరవం నేర్పించాలని రేపటి తరానికి ఆదర్శంగా నిలిచేలా అన్ని రంగాల్లో అంటే క్రీడా విద్య వైద్య సాంకేతిక ఐటి లో సమానత్వం కల్పించాలని అన్నారు. ప్రస్తుత ప్రధాన సమస్య మహిళలలో గర్భిణీ స్త్రీలలో అధిక రక్తహీనత ఉందని తప్పనిసరి ప్రభుత్వం అందిస్తున్న గోరుముద్ద పౌష్టికాహారం వంటివి పొంది బయటపడాలని సూచించారు. బాల్యవివాహాల వల్ల 16 సంవత్సరాల లోపు గర్భవతులు హై రిస్క్ గర్భవతులుగా నమోదవుతున్నారని, ఎట్టి పరిస్థితుల్లో బాల్యవివాహాలు వద్దని , దాచిపెట్టరాదని తల్లిదండ్రులకు సూచిస్తున్నామని అన్నారు. గత నాలుగు నెలలలో హై రిస్క్ గర్భవతులను ప్రసవ సమయానికి ఏడు రోజులు ముందే ప్రభుత్వమే ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించడం వల్ల మరణాలు లేవని శుభపరిణామమని అన్నారు. మహిళలను ప్రోత్సహించే కార్యక్రమాలు తరచు నిర్వహించేలా డిఆర్డిఏ ,మెప్మా , ఐసిడిఎస్ సంయుక్తంగా నిర్వహించాలని సూచించారు.మొదట గా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా గౌ. జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి వారికి క్యూబ్స్ తో ఫోటో ఫ్రేమ్ మహిళల అద్భుత బహుమతితో స్వాగతం పలికారు.సమావేశ అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రశంసా పత్రాలను అందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘాల నాయకులు ఉద్యోగులు, శాంతి దుర్గ , ప్రసాద్ రావు, రాధమ్మ , జ్యోతి , డాక్టర్ ప్రసన్న, శశికళ ,నాగేశ్వరరావు, లక్ష్మీపతి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్త్రీ మూర్తులకు.. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు: ఎంపీపీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : సమాజ అభ్యున్నతికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న స్త్రీమూర్తులకు తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం గాంధీపురం సచివాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా పంచాయతీ మహిళా పారిశుద్ధ్య కార్మికులను మోహిత్ రెడ్డి సన్మానించి సత్కరించారు. మహిళా ఎస్ఐ సుమతిని సన్మానించి గౌరవించారు. సమసమాజ స్థాపనలో మహిళలు ప్రధాన భూమిక పోషిస్తున్నారని ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. కేక్ కట్ చేసిన మోహిత్ రెడ్డి గాంధీపురం సర్పంచ్ కట్టమంచి లక్ష్మీ సెల్వంకు, ఓటేరు సర్పంచ్ లక్ష్మీ రాజాకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని పిలుపునిచ్చారు. మహర్షి అభ్యుదయ సేవా సంస్థ నిర్వాహకులు జ్ఞానశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 16 మంది మహిళలకు అవార్డులు అందజేశారు. సంస్థ అందించిన కుట్టు మిషన్లతో ఉపాధి పొందడంతో పాటు ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న క్రమంలో అవార్డులతో మహిళలను ప్రోత్సహించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూతపడ్డ మినరల్ వాటర్ ప్లాంట్

- నారాయణపురం వాసులకు తాగునీటి కష్టాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉన్నతాశయంతో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్లు మూత పడుతున్నాయి. ఫలితంగా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి కోసం ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. శ్రీకాళహస్తి మండలం నారాయణపురంలో కూడా ఇలాంటి పరిస్థితి నెలకొంది. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే... బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో నారాయణపురం వాసులకు స్వచ్ఛమైన తాగునీరు అందివ్వాలనే ఆశయంతో అక్కడ మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేశారు. ఇందుకోసం ప్రత్యేక గది కూడా నిర్మించారు. ఈ వాటర్ ప్లాంటు నిర్వహణ బాధ్యత పంచాయతీ వారు చూసుకునే వారు. అతితక్కువ ధరకే నారాయణపురం వాసులకు తాగునీరు లభ్యమయ్యేది. దీంతో గ్రామస్థులు ఎంతో సంతోషపడే వారు. ఇదిలా ఉండగా ఆరు నెలల కిందట నారాయణపురంలో మినరల్ వాటర్ ప్లాంటు యంత్రాలు మరమ్మతుకు గురయ్యాయి. వీటిని మరమ్మతు చేయడానికి అధికారులు కానీ... ప్రజా ప్రతినిధులు కానీ ముందుకు రాలేదు. ఈ కారణంగా నారాయణపురంలో మినరల్ వాటర్ ప్లాంటు మూత పడింది. అప్పటి నుంచి ఈ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందడం లేదు. దీంతో నారాయణపురం వాసులు మినరల్ వాటర్ కోసం సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోని విశాలాక్షినగర్ కు వెళ్లాల్సి వస్తోంది. నారాయణపురంలో వాటర్ ప్లాంటు సిద్ధం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం ఈ గది మందుబాబులకు అడ్డాగా మారింది. అధికారులు ఇకనైనా స్పందించి నారాయణపురంలో మినరల్ వాటర్ ప్లాంటును సిద్ధం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గోశాలకు గోవు, లేగదూడ, రూ.20,116 విరాళం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలోని సప్త గోశాలకు గోవు, లేగ దూడ, వీటి సంరక్షణకు ఇరవై వేలు నూట పదహారు రూపాయలను ఓ కుటుంబం విరాళంగా అందించింది. శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలోని సప్త గోశాలకు శ్రీకాళహస్తి పట్టణంకి చెందిన పేర్ల.రమేష్ బాబు కుటుంబం కుటుంబ సభ్యులతో కలిసి రూ.30 వేలు విలువచేసే గోవు, లేగ దూడను విరాళంగా అందించారు. వీటి నిర్వహణ ఖర్చు కోసం రూ.20116 దేవస్థానానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో విరాళంగా అందించారు. గోవులను, గో సంరక్షణకు విరాళాన్ని అందించిన దాతను ఆలయ చైర్మన్ శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో గోశాల సిబ్బంది, పట్టణ ప్రముఖులు పీఎం చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు జనసేన మద్దతు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి వ్యతిరేకంగా ఓటు వేయండి

- నాయకులకు, కార్యకర్తలకు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా పిలుపు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శాసనమండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పి డి ఎఫ్) అభ్యర్థులకు శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ మద్దతు తెలుపుతున్నదని, సోమవారం జరగబోవు శాసనమండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు తూర్పు రాయలసీమ నియోజకవర్గంలో అధికార వైసీపీ పార్టీకి వ్యతిరేకంగా శాసనమండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పి డి ఎఫ్) అభ్యర్థులకు ఓటు వేయాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి ఇన్‌ఛార్జి వినుత కోటా కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం జరగబోవు శాసనమండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తూర్పు రాయలసీమ నియోజకవర్గ%శీ%లో అధికార వైసీపీ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పి డి ఎఫ్) ఎమ్మెల్సీ అభ్యర్థి, వారి అశోషియేషన్ సభ్యులు జనసేన పార్టీ మద్దతు కోరడం జరిగిందన్నారు. ఈ వైసీపీ పార్టీ ప్రభుత్వ ఉద్యోగులకు చేస్తున్న మోసాన్ని దృష్టిలో పెట్టుకొని, రాష్ట్రానికి చేస్తున్న ఆరాచకాలను దృష్టిలో పెట్టుకొని , వైసీపీ పార్టీకి దీటుగా , నిజాయితీగా పోరాడుతున్న ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పి డి ఎఫ్) ఎమ్మెల్సీ అభ్యర్థికి శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ పూర్తి మద్దతు ప్రకటించిందన్నారు. అందువలన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు అందరూ ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన బాబు రెడ్డి బ్యాలెట్ పేపర్లో సీరియల్ నెంబర్ 6 కు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన మేగడ వెంకటేశ్వర రెడ్డి కి బ్యాలెట్ పేపర్లో సీరియల్ నెంబర్ 21కి మొదటి ప్రాధా న్యత (1) ఓటు వేసి గెలిపించవలసిందిగా నియోజవర్గంలోని ఓటర్లను కోరారు. అదేవిధంగా మన నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి టౌను, మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రచారం నిర్వ హించి జనసేన అధ్యక్షులు కోరిన విధంగా వైసీపీ పార్టీ కి వ్యతిరేకంగా నిలబడి పోరాడుతున్న పిడి ఎఫ్ అభ్యర్థుల గెలుపుకు సహకరించవలసిందిగా పార్టీ శ్రేణులను పత్రికాముఖంగా కోరారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు ఎం.ఎల్.సి ఎన్నికల విషయంలో ప్రలోభాలకు గురి చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండవలసిందిగాను, ఓటర్లను ఎమ్మెల్సీ ఎన్నికల బూతులకు తరలించడంలో పి.డి. యఫ్ సభ్యులకు సహకరించవలసిందిగా జనసేన పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం : ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నాగజ్యోతి

విశాలాంధ్ర - గూడూరు : లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగజ్యోతి అన్నారు. గూడూరు పట్టణం లోని సరస్వతి శిశు మందిర్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ రాష్ట్రంలో కొన్ని వేల మందికి ఉపాధి కల్పించిందని, చదువుల తల్లి సరస్వతి దేవి పేరు మీద ఉన్న, సరస్వతి శిశు మందిర్ కి కుర్చీలు, ఫ్యాన్లు అందించడం అభినందనీయమన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా లయన్స్ క్లబ్ పనిచేస్తుందన్నారు.రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ, సృష్టికి మూలం అమ్మ, మహిళ లేనిదే జననం లేదు, మనుగడ లేదన్నారు. మహిళలకు ఆర్థికంగా తోడ్పాటు ఇవ్వడానికి కుట్టుమిషన్లను లయన్స్ క్లబ్ ద్వారా అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ వాకటి రామ్మోహన్ రావు, అధ్యక్షులు కళ్యాణ సాయి, రాధాకృష్ణ, అడ్వకేట్ ఇన్ వాక్ ట్రెజరర్ రవిచంద్ర, సభ్యులు సోమిశెట్టి చెంచురామయ్య, రూపేష్ రెడ్డి, మదనమేటి రమణయ్య పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని రాజావీధిలో ఉన్న సునీత సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా చట్టాలు, హక్కులు, విధులకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సునీత సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి సారంగం సులక్ష్మి మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్ని రంగాలలో పట్టు సాధించాలన్నారు. ప్రభుత్వాలు మహిళల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా



అభ్యర్థుల గెలుపే మా ధ్యేయం: మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : వైఎస్ఆర్సిపి పార్టీ తరుపున ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి స్వయంగా బలపరిచిన తూర్పు రాయలసీమ పట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి కి మరియు టీచర్స్ అభ్యర్థి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గెలిపే ధ్యేయంగా మా ప్రియతమ నాయకులు సూళ్లూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య ఆదేశాలు మేరకు సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్నా మన్నారుపోలూరు లోని పట్టభద్రులను కలిసి ఎలక్షన్ లో మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అభ్యర్థులు అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దెబ్బల శ్రీమంత్ రెడ్డి పట్టభద్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ బలిజ పూసల బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకుల ప్రసాద్, శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థానం మాజీ బోర్డు మెంబర్ గోగుల్ తిరుపాల్ యాదవ్, కౌన్సిలర్లు ఉమ్మిటి రమ్య, పేర్నాటి లక్ష్మి, గుణపాటి మునుస్వామి, సాయి శ్రీనివాస్ జగన్నాటి, మధు, జానీ, దినేష్, నాగార్జున్,రాజు గృహ సారదులు యువకులు పాల్గొన్నారు.

షార్‌లోఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరి కోటలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్ నుండి ప్రొఫెసర్ జయంత శ్రీ బాలకృష్ణ విచ్చేశారు. ఇస్రో డైరెక్టర్ రాజరాజన్ ఆధ్వర్యంలో ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది, మొట్టమొదటిగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా దీప ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యాస రచన పోటీలలో గెలు పొందిన విజేతలకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి రంగంలో మహిళలు ముందుంటున్నారని ఎంతోమంది మేధావులు గగనంలోకి వెళ్లి వచ్చి ఉన్నారని, అన్ని రంగాలలో మహిళలు ఉండడం అభినందనీ యమన్నారు. అనంతరం ముఖ్య అతిథులకు షార్ డైరెక్టర్ చేతుల మీదగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ శాంతి జనరల్ మేనేజర్, కంట్రోలర్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఎం ఎస్ ఏ ఆర్ సెందిల్ కుమార్, అసోసియేషన్ డైరెక్టర్ షార్ ఆర్. వెంకట రామన్, గ్రూప్ డైరెక్టర్ గోపికృష్ణ, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించండి

విశాలాంధ్ర - ఏర్పేడు: మార్చి 13వ తారీకు జరుగు పట్టభద్రులు శాసనమండలి ఎన్నికలు లో తెలు గుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కి మద్దతుగా ఏర్పేడు మండలంలో పాగాలి చిందేపల్లి కొత్త వీరాపురం గ్రామాల్లో ఇంటింటి కి వెళ్లి పట్టభద్రులను కలిసి కరపత్రాలను మోడల్ బ్యాలెట్లు అంద జేస్తూ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి విజయం చేకూర్చాల్సిందిగా చేకూర్చా ల్సిందిగా విజ్ఞప్తి చేయ డ మైనది రాష్ట్ర పార్టీ కార్యదర్శి మరియు క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వారి గురువారెడ్డి యూనిట్ ఇన్చార్జులు చంద్రశేఖర్ నాయుడు మునయ్య పార్టీ నాయకులు గుణ యాదవ్ ఒక నిమిషం మురుగన్ రాచేటి సుబ్రమణ్యం బాలకృష్ణారెడ్డి లోకేష్ సుబ్రమణ్యం రెడ్డి కృష్ణవేణి సదా శివం వెంకట ముని ఎల్లమ్మ రమణారెడ్డి రవీందర్ రెడ్డి రెడ్డప్ప తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు రాష్ట్ర కార్యదర్శి గురువారెడ్డి మాట్లాడుతూ రేపు 13వ తారీకు ఎన్నికల్లో ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వానికి హెచ్చరిక లాగా మీ ఓటు ద్వారా ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అదేవిధంగా ఈ రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు చూపలేని పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉందని అదే ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో దిగజారిందని కాబట్టి ఈ ప్రభుత్వానికి మీ యొక్క ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరడమైనది రాష్ట్ర పునర నిర్మాణం కొరకు మన కోసం మన బిడ్డల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు బలపరిచిన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి ఆదరించాలని ఓటర్లను విజ్ఞప్తి చేయడమైనది.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపిని గెలిపించండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు బుధవారం తొట్టంబేడు మండలం సింగమాల, గుండేలి గుంట పంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 13వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు ప్రథమ ప్రాధాన్యత ఓటును వేయాలని కోరారు. పట్టభద్రుల సమస్యలు తీరాలంటే తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీకాంత్ ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, పాల సహకార సరఫరా సంఘం మాజీ చైర్మన్ రావిళ్ళ మునిరాజా నాయుడు, బీసీ సెల్ నాయకులు రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, చెంచురెడ్డి, చిన్నప్పరెడ్డి, గోపాల్ యాదవ్, సుధాకర్ శెట్టి, వెంకటయ్య, హరి, వెంకటరమణయ్య, సింగమాల గుర్రప్ప, ఎస్సీ సెల్ యువత అధ్యక్షులు సునీల్ కుమార్, కమల్ నాథ్, మునిరత్నం, నందయ్య, గోపి, ఎస్సీ సెల్ నాయకులు తొన్నాటి సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటసుబ్బయ్య, గున్నయ్య, సాలి రాజా, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

కంచర్ల శ్రీకాంత్‌ని అధిక మెజారిటీతో గెలిపించుకుందాం

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ని పట్టబ ద్రుల అందరూ కలిసి కంచర్ల శ్రీకాంత్ ని అధిక మెజారిటీతో గెలిపించుకోవాలి. పట్టభద్రుల సమ స్యల ను పరిష్కరించుకుందామని మండల అధ్యక్షు లు సంచి కృష్ణయ్య మరియు క్లస్టర్ ఇంచార్జ్ దేవ రెడ్డి నాగేందర్ రెడ్డి అభ్యర్థులను కోరారు తెలు గుదేశం పార్టీ సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదే శాల మేరకు పెళ్ళకూరు మండలంలోని శిరసానంబేడు సీఎం పేట పంచాయతీలో తిరిగి మార్చ్ 13వ తేదీ జరగబోయే పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో కంచర్ల శ్రీకాంత్ను అధిక మెజార్టీతో గెలిపిం చుకోవాలని కోరారు. ఇంటింటికి తిరిగి ప్రతి వాటర్ ను కలిసి కరపత్రాలను అందజేసి వారికి తెలు గుదేశం పార్టీ తరఫున కంచర్ల శ్రీకాంత్ అనే వ్యక్తికి ఒకటో ప్రాధాన్యత ఇవ్వాలని టిడిపి నాయ కులందరూ కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, మండల ప్రధాన కార్య దర్శి దేవ రెడ్డి నాగేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వేలూరు మురళీకృష్ణ రెడ్డి, ప్రాణం రమేష్ నాయుడు,శిరసనంభేటీసుధాకర్ రెడ్డి, ఏలూరు రమణయ్య, నెలవల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఏకత్వ దినోత్సవంకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర- వరదయ్యపాలెం: మండలంలోని ఏకం ఆశ్రమంలో శ్రీ భగవాన్ జన్మదినం సందర్భంగా జరిగిన ప్రపంచ ఏకత్వ దినోత్సవ పండుగ సంబరాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన లోక ఫౌండేషన్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ జీఈ సందర్భంగా లోక ఫౌండేషన్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ జీ మాట్లాడుతూఆశ్రమం శ్రీ భగవాన్ గారి జన్మదిన వేడుకలను కనివిని నటువంటి రీతిలో చేయాలని ఆకాంక్షించిన ఆశ్రమం... అందుకు స్థానికంగా ప్రభుత్వ పరంగా, ప్రజాప్రతినిధుల పరంగా, పూర్తి సహకారం అందినందుకు ఆనందంగా ఉందని...ముఖ్యంగా పోలీసు శాఖ సేవలు, ఆశ్రమ సేవకుల సేవలు కీలకమని దేశ విదేశాల నుండి వచ్చిన భక్తుల సౌకర్యార్థం వీరు రక్షణ కవచంలా నిలబడ్డారని కార్యక్రమం అర్ధరాత్రి వరకు నడిచిన ఎక్కడ అలసత్వం చూప కుండా వారి బాధ్యతల పట్ల వారి విధులు నిర్వహించడం పట్ల వారు అందించిన సేవలు అద్భు తమని వారికి ఆశ్రమం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని. అదేవిధంగా పాత్రికేమి తులు కు కూడా అభినందనలు తెలిపారు,ఈవెంట్ ఆర్గనైజర్లు ఎన్నో రోజులుగా చాలా కష్టపడి ప్రతి ష్టాత్మకంగా మేము ఏ విధంగా తీసుకున్నామో అదే విధంగా చెక్కుచెదరకుండా కార్యక్రమం నిర్వహణ చేశారని వారికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని...ముఖ్యంగా దేశం నలుమూలల నుండి వచ్చిన భక్తులు సేవకులు వారిలో కొంతమందికి ఆరోగ్య సమస్యలు ఉన్న లెక్కచేయకుండా శ్రీ అమ్మ భగవాన్ లను మరియు శ్రీకృష్ణాజీ ప్రీతాజీ లను దర్శించుకోవడం కోసం వారి ఆశీస్సులు పొందడం కోసం రావడంతో వారిని జాగ్రత్తగా దర్శన భాగ్యం కల్పించామని.ఏది ఏమైనా ప్రతి సంవత్సరం ఇదేవిధంగా ప్రపంచ ఏకత్వ దినోత్సవ సంబరాలు జరుపుతామని తెలిపిన ఆశ్రమ లోక ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లిలోకేష్ జి ఈ కార్యక్రమంలో ట్రస్ట్ జనరల్ మేనేజర్ సునీల్ జి,ట్రస్ట్ ప్రతినిధులు ఉమాపతి దాసాజీ, రుద్ర దాసాజీ,శ్రీరామ్మూర్తి , దాసాజీ రమేష్ దాసా జి పాల్గొన్నారు.